

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి



ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను సన్మానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

8లో..

ఉత్సవ కమిటీలు

- కానరాని పర్యవేక్షణ.. లోపిస్తున్న పారదర్శకత
- నిధులు పక్కదారి.. అపరిష్కృతంగా సమస్యలు
- అస్తవ్యస్తంగా సంక్షేమ పథకాల అమలు
- నీరుగారుతున్న కమిటీల ఏర్పాటు లక్ష్యం
- ఇబ్బందుల్లో ఉమ్మడి జిల్లాలోని సామాన్య జనం



నామమాత్రంగా ప్రభుత్వ శాఖల్లోని కమిటీలు

హనుమకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేందుకు, నిధులు సకాలంలో సమర్థవంతంగా ఖర్చయ్యేందుకు తగిన పర్యవేక్షణ కోసం ఆయా ప్రభుత్వ శాఖల్లో వేసిన కమిటీలేవి సక్రమంగా పని చేయడం లేదు. ఇవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. మూణ్ణెళ్లకోసారి సమావేశమై సమీక్షించాల్సిన కమిటీలోని సభ్యులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయా కమిటీలు నామమాత్రంగా మారుతున్నాయి. ఫలితంగా సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందడం లేదు. నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. జవాబుదారితనం లేకుండా పోతోంది. కమిటీల లక్ష్యం నీరుగారి పోతోంది. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల బలోపేతం, వ్యవసాయంలో సాంకేతికతను ప్రోత్సహించడంతో పాటు పల్లెలు, పట్టణాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో గ్రామ, మండల, జిల్లాస్థాయిలో కమిటీలు నామమాత్రంగా మారాయి. నిబంధనల ప్రకారం సభ్యులను నియమిస్తున్నా కార్యకలాపాలు జరగడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఆయా కమిటీల పనితీరుపై ప్రత్యేక కథనం

ఆస్పత్రి అభివృద్ధి కమిటీలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ఏర్పాటైన ఆస్పత్రి అభివృద్ధి కమిటీలు నామావశిష్టంగా మారాయి. అసలు ఇవి ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఆస్పత్రులకు నిధులొచ్చినప్పుడు మాత్రమే సమావేశాలు నిర్వహిస్తున్న దయనీయ స్థితి నెలకొన్నది. స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఎంపీడీవో తదితరుల భాగస్వామ్యంతో ఈ కమిటీలు ఏర్పాటవుతాయి. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రికి ఇలాంటి అభివృద్ధి కమిటీ ఒకటి తప్పనిసరిగా ఏర్పాటు కావాలి. ఈ కమిటీలు మూణ్ణెళ్లకోసారి సమావేశాలు నిర్వహించి, ఆస్పత్రి అభివృద్ధితో పాటు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఇవి సక్రమంగా పని చేయకపోవడంతో అడిగేవారు లేక డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోగులు అవస్థల పాలవుతున్నారు. ఆస్పత్రిలో ఏదైనా జరగరానిది జరిగినప్పుడో, లేదా సమస్యలు తలెత్తినప్పుడో రోగులు పెద్దఎత్తున ఆందోళనకు దిగినప్పుడో.. హడావుడిగా సమావేశమై మొక్కుబడి సమీక్ష జరుపుతున్నారు. లేదా అడపాదడపా సమావేశం అయి సంతకాలతో సరిపెట్టుకున్నారు. నిధుల వినియోగంపై కమిటీ తీర్మానాలేవి లేక అవి పక్కదారి పడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), జిల్లా స్థాయి ఆస్పత్రులలో ఏడాదికోసారి కూడా కమిటీలు సమావేశం కావడం లేదు. చాలా సందర్భాల్లో సంతకాలతోనే సరిపెడుతున్నారు. తెలంగాణలో రెండో అతిపెద్దఆస్పత్రి అయిన వరంగల్ ఎంజీఎం (మిగతా 8వ పేజీలో)

మరికొన్ని కమిటీలు

గ్రామ అభివృద్ధి కమిటీలు, శాంతి కమిటీలు, పారిశుధ్య కమిటీలు, మున్సిపాలిటీల్లో వార్డు కమిటీలు, వరంగల్ మహానగర పాలక సంస్థలో డివిజన్ కమిటీలు, ఇతరత్రా నామమాత్రంగానే పని చేస్తున్నాయి. ఇవి ఉనికిలో ఉన్నాయో లేదో కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉమ్మడి జిల్లాలో నెలకొన్నది. కొన్నిచోట్ల అసలు ఇలాంటి కమిటీల ఏర్పాటే జరగలేదు. జిల్లా పరిషత్ స్థాయి సంఘాలే సరిగా పని చేయడం లేదు. వాటి సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు కమిటీలు అంతంత మాత్రంగానే పని చేస్తుండడంతో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వేసిన కమిటీ ఎక్కడా పని చేయడం లేదు. వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన, మత్స్యశాఖలను సమన్వయం చేస్తే ప్రభుత్వం గతంలో సాంకేతిక వ్యవసాయాభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు కూడా ఎక్కడా పని చేస్తున్న దాఖలాలు లేవు.

మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి

- ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు
- వీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వీసీలో పాల్గొన్న కలెక్టర్, జిల్లా అధికారులు

జనగామ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి సీఎం మంత్రులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగామ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియలో ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో 11,237 స్వయం సహాయక సంఘాలలో 1,36,747 మంది సభ్యులు ఉండగా, 1,15,143 మందికి ఇప్పటి వరకు చీరలు వచ్చాయని తెలిపారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి చీరల పంపిణీ సజావుగా జరగాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, బెన్షాలోమ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను ఆరోగ్యంగా చూడడమే లక్ష్యం

చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలను ఆరోగ్యంగా చూడడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జనగామ పట్టణం, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు జనగామ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత నీలిమ ఆస్పత్రిలో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా సేవలు అందిస్తామన్నారు. అవసరమైన వారికి ఎల్‌వోసీ మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బాల్దె విజయ సిద్ధిలింగం, జనగామ మునిసిపల్ మాజీ చైర్మన్ పోకల జమున, నాయకులు గద్దెల నర్సింగం, మేకల రాంప్రసాద్, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వాంకుడోత్ అనిత, సమ్మద్, బొల్లం శారద, తేజావత్ గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జనగామ మండలం శామీర్‌పేటకు చెందిన మాజీ సర్పంచ్ బనుక బాలరాజ్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం బాలరాజ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, జనగామ మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు తదితరులు ఉన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవాబుపేట అంగడి ఆదాయం రూ.72.50 లక్షలు

హైదరాబాద్‌లోని దేవాదాయ శాఖ కార్యాలయంలో వేలం

ఐదోసారి కొలిక్కివచ్చిన పాట



నవాబుపేట సంతకు బహిరంగ వేలం నిర్వహిస్తున్న అధికారులు

లింగాలఘణపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రసిద్ధ నవాబుపేట పశువుల సంతకు జిల్లా దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ.72.50 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ప్రతీ శుక్రవారం శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే పశువుల సంత అంగడి హక్కుల నిర్వహణకు దేవాదాయ శాఖ అధికారులు వరుసగా నాలుగు సార్లు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. అయితే సరైన పాట రాకపోవడంతో వాయిదాలు పడగా, చివరిగా బుధవారం హైదరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఐదోసారి బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నవాబుపేటకు చెందిన బూడిది సదానందం రూ.72.50 లక్షల హెచ్చు పాట పాడి వేలం హక్కులను దక్కించుకున్నారు. అయితే గతేడాది కంటే ఈసారి రూ.11.50 లక్షల ఆదాయం తగ్గింది. నవాబుపేట సంత ఆదాయం ఒకప్పుడు రూ. కోటికి పైగా ఉండగా ఏటేటా గణనీయంగా పడిపోవడం గమనార్హం. వరుసగా నాలుగు సార్లు వాయిదాలు పడి ఐదోసారి కొలిక్కి వచ్చింది. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ నిఖిల్, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి, కుర్రెముల మోహన్, రమేశ్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిగా ఏమీ చేయలేకపోయా..

- గత ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ
- ప్రక్షాళన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో సీసీ పనులకు శంకుస్థాపన

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో నాలుగేళ్లు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థను మెరుగుపర్చలేక పోయానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పటి సీఎం నుంచి ఏ రకమైన సహకారం లభించలేదని, విద్యాభివృద్ధిపై తనకు సంకల్పం, చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ ఉన్నా.. ఏమీ చేయలేక పోయానని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ ఆవరణలో రూ.28 లక్షలతో చేపట్టనున్న సీసీ పనులకు వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. చదువుకు మాత్రమే జీవితాలను మార్చే శక్తి ఉందని, చదువుతోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందన్నారు. బాలికలు సెల్ ఫోన్లు, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు కీర్తిని తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని, ఘన్‌పూర్‌కు కూడా మంజూరైందని (మిగతా 8వ పేజీలో)



స్టేషన్‌ఘన్‌పూర్ కేజీబీవీలో సీసీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్య

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి

- ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



పాలకుర్తిలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఈ చెక్కులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కొడకండ్ల మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం సహాయ నిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధి అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్న పేదలకు చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో 119 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల 12వేల 500 సహాయ నిధి చెక్కులను అందించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో (మిగతా 8వ పేజీలో)

శివాలయంలో ఘనంగా అన్నపూజ



8లో..

అన్నపూజలో అలంకృతుడైన స్వామి

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ఎన్ రాజు



స్టేషన్ ఘన్‌పూర్‌లో సభ్యత్వం నమోదు చేయిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ఎన్ రాజు అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లోని పలు ప్రభుత్వ పీఎస్, యూపీఎస్‌లు, హైస్కూళ్లలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు, పీఆర్‌సీ, పెండింగ్ బిల్లులు, పెన్షనర్ల బెనిఫిట్స్, హెల్త్ కార్డులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో సంఘం మండల అధ్యక్షుడు యాద శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీధర్, జిల్లా నాయకులు రాజారెడ్డి, రాజయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ విజయలక్ష్మి



వెల్దండ పాఠశాలలో తరగతి గదిని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

నర్మెట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. 5.0 స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం మండలంలోని వెల్దండ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంట గదులు, పాఠశాల పరిసరాలను, మూత్రశాలలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు. 5.0 ముఖ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలల్లో దాతల సహకారంతో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో నాగరాజు, ఎంఈవో అయిలయ్య, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, శ్యామూల్ ఆనంద్, తిరుమల్‌రెడ్డి, రమేష్, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హేమాచలుడి సన్నిధిలో కేంద్ర మాజీ మంత్రి

● సర్వే సత్యనారాయణ ప్రత్యేక పూజలు



హేమాచలుడి సన్నిధిలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

మంగపేట నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే ఆలయానికి వచ్చిన సత్య నారాయయణ చింతా మణి జలపాతాన్ని సందర్శించారు. అనంతరం గర్భగుడిలో వారి కుటుంబ సభ్యుల నామ గోత్రాలపై అర్చకులు పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు పవన్ కుమా రాచార్యులు ఆలయ విశిష్టతను, స్థల పురాణాన్ని సత్యనారాయణకు వివరిం చారు. ప్రధాన అర్చకుడు రాజశేఖర శర్మ స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు.

ఆందోళనను విరమించిన గ్రామస్థులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై తిరుపతిరావు

వెంకటాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వచ్చే ఇసుక లారీల వల్ల మండలంలో రోడ్లు ధ్వంసమవుతున్నాయని పేర్కొంటూ ఆలుబాక గ్రామస్థులు మంగళవారం ఆందోళన చేపట్టారు. దీంతో వందల సంఖ్యలో ఇసుక లారీలు రోడ్డుకిరువైపులా నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై కొప్పుల తిరుపతిరావు బుధవారం ఆలుబాక గ్రామానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. మండల కేంద్రానికి ఇసుక లారీలు రాకుండా యాకన్నగూడెం సమీపంలోనే అడ్డుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళనను విరమించారు.

కలెక్టర్‌ను సన్మానించిన హెచ్ఎంల సంఘం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుల సంఘం

జనగామ కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జల్‌శక్తి పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ నేతృత్వంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషాను కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ గౌడ్, బీమా నాయక్, కిరణ్‌కుమార్, అంజయ్య, ఈర్యా, కొండ శ్రీనివాస్, షాద రవి తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా
జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

ఏటూరునాగారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొమురంభీమ్ మినీ స్టేడియంలో బుధవారం వరంగల్, హనుమకొండ, జనగాం, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల జోనల్ లెవల్ క్రీడా పోటీలకు పీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే, వివిధ జిల్లాలోని 95 మంది పీఈటీలు ఇక్కడికి వచ్చి ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాల, హాస్టళ్లకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డీడీ దబ్బగట్ల జనార్దన్ సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. అతిథులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పీవో జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ, క్రీడా జెండాను ఎగురవేశారు. మొదటి రోజు బాల బాలికల అండర్-14, 17 కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్యారం, టెన్నికైట్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రమిశ్రా మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జె. వసంతరావు, ఏవో రాజుకుమార్, డీడీ ప్రేమకళ, ఏటీడీవోలు అజయ్, హసీనా, క్రీడా అధికారులు ఆదినారాయణ, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

22న వందేమాతరం గేయాన్ని ఆలపించాలి

ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షుడు బలరాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు కలెక్టరేట్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించడంలో భాగంగా ఈనెల 22న ములుగు జిల్లాలో ఆలపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యావత్ భారతావనిని ఒక్కటిగా నిలిపి, దేశభక్తి, ఐక్యతను చాటిచెప్పిన వందేమాతరం గేయాన్ని జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో విద్యార్థులు, యువకులు, ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, వందేమాతరం గేయం కార్యక్రమ జిల్లా కన్వీనర్ జాడి వెంకట్, కో-కన్వీనర్లు అల్లె శోభన్, బైకని మహేందర్, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలి

జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సాయి

వెంకటాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెస్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కమ్మరిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నాగరాజు అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ భవనం లేక అద్దె ఇంట్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని, అలాగే బెస్తగూడెం అంగన్‌వాడీ కేంద్రం భవనానికి మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అనిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్‌లో చోరీ

వెంకటాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వేపచెట్టు సెంటర్‌లో గల పాన్‌షాపులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు నర్సింహారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుధవారం ఉదయం షాపు తీసి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు షాపు పైకప్పు పగులగొట్టి లోపలికి చొరబడ్డారని అన్నారు. ఈ ఘటనలో రూ.15 వేల విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు, చిల్లర, ఇతర సామగ్రి దొంగిలించబడ్డారని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

మేడారాన్ని లంబాడీలు ఆక్రమించుకుంటున్నారు

● తుడుందెబ్బ అధ్యక్షుడు సునీల్

తాడ్వాయి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మేడారంలో లంబాడీల ఆధిపత్యం పెరిగిందని, దీనిని సహించబోమని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మేడారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడిగ సునీల్ అన్నారు. మేడారం దేవస్థానంలో సంఘం నాయకులు, పూజారులు, స్థానిక ఆదివాసీల ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ మేడారంలోని అమాయకపు గిరిజన 5వ షెడ్యూల్ తెగలకు చెందిన వారిని వాడుకుంటూ భూములు, వ్యాపారాల ఆక్రమణ చేస్తున్నారని ఆరోపించారు. మేడారం కేంద్రంగా 20 సంవత్సరాల క్రితం ఒక్క వలస లంబాడీ కుటుంబం జీవనం కొనసాగించలేదన్నారు. జాతర అభివృద్ధిని పసికడుతూ మేడారం పరిసరాలను ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే మేడారంలో పెసా గ్రామ సభ నిర్వహించి స్థానికులు కానివారి ఇళ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిడం బాబురావు, గ్రామ కమిటీ అధికారం ప్రతినిధి సిద్ధబోయిన రవి, ప్రధాన కార్యదర్శి పీరిల వినోద్, పెసా మొబిలైజర్ సిద్ధబోయిన నర్సింగరావు, సభ్యులు ఆలం సమ్మారావు, అట్టం నరేష్, ఆలం శంకర్, సుధీర్, లక్ష్మణ్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసీ నాయకులు

బాలికలు ఉన్నత స్థితికి చేరుకోవాలి

వరంగల్ ఎంపీ కడియం కావ్య
సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

జఫర్‌గడ్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణిస్తూ ఉన్నత స్థితికి చేరుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. జఫర్‌గడ్ మండలం సాగరం క్రాస్ వద్ద గల ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయానికి రూ.23 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు కస్తూర్బాను సందర్శించి బాలికల చదువు, విద్యాబోధనను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ కావ్య మాట్లాడుతూ మహిళా విద్యకు పాటుపడిన సావిత్రిబాయి పూలేను బాలికలు ఆదర్శంగా తీసుకుని పోటీతత్వంతో ముందుకు సాగాలన్నారు. చదువు ద్వారానే జీవన ప్రగతి సాధ్యమన్నారు. మహిళల ప్రగతి ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో విద్యామంత్రిగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాడు గురుకుల పాఠశాలలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వల్ల నేడు అనేక మంది బాలికలు నాణ్యమైన విద్యను పొందుతున్నారన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కడియం

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి నిధులు మంజూరు చేస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో అత్యధిక గురుకుల పాఠశాలలతో విద్యా రంగంలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. జఫర్‌గడ్ మండలం కోనాయిచలం శివారులో రూ.200 కోట్లతో నిర్మించతలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు వచ్చే నెలలో ప్రారంభమవుతాయన్నారు. నియోజకవర్గంలోని ఏడు కస్తూర్బా విద్యాలయాల్లో వసతుల కల్పనకు గాను ప్రభుత్వం రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. జఫర్‌గడ్‌లోని కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తానని, ఇందుకు అంచనా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా, వికలాంగుల కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవిస్తూ వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, వైస్ చైర్మన్ నూకల అయిలయ్య, జఫర్‌గడ్ సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ రాజేశ్‌రెడ్డి, మోడల్ స్కూల్, కస్తూర్బా ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీకాంత్, స్వప్న, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



జఫర్‌గడ్ కస్తూర్బాలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

మోడల్ స్కూల్, కేజీబీవీకి సీసీ రోడ్డు మంజూరు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్(ఆంధ్రజ్యోతి): స్టేషన్ ఘన్‌పూర్ మోడల్ స్కూల్‌కు రోడ్డు సౌకర్యం సరిగా లేదని ఈనెల 17న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య స్పందించారు. బుధవారం రూ.28 లక్షల వ్యయంతో మోడల్ స్కూల్‌తో పాటు ఆ తర్వాత అదే దారిలో ఉన్న కేజీబీవీకి కూడా సీసీ రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. దశాబ్ద కాలంగా సరైన రోడ్డు వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గమనించి వెంటనే నిధులు మంజూరు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు, ఏఎంసీ చైర్మన్‌లు, సిబ్బంది ఎమ్మెల్యే, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీలే..

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

కృష్ణకాలనీ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా పార్టీలేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ చేపట్టిన బస్సు జాతా బుధవారం భూపాలపల్లికి చేరుకుంది. అంబేద్కర్ కూడలిలో వద్ద రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వంద సంవతరాలు ప్రజల పక్షాన సీపీఐ నిరంతరం పోరాటాలు చేసిందన్నారు. కమ్యూనిస్టులంతా ఒకే వేదికపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మతతత్వ బీజేపీ 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తోందని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేణి శంకర్, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు సోత్కు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ఏటూరునాగారం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసై, భార్య మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఆటో డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారంలో బుధవారం చోటుచేసుకుంది. ట్రెయినీ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన చీరల శ్రీనివాస్(35) ఆకులవారిఘణపురం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపాన నివాసముంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో మద్యం మానేయాలని భార్య మందలించేది. బుధవారం కూడా మద్యం తాగిన మత్తులో ఉన్న శ్రీనివాస్.. భార్య మాటలను జీర్ణించుకోలేక జంపన్నవాగు సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి చీర్ల స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు.

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

జఫర్‌గడ్ మత్స్య సొసైటీ అధ్యక్షుడు భిక్షపతి



మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణలో మత్స్య సొసైటీ ప్రతినిధులు

జఫర్‌గడ్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని జఫర్‌గడ్ మత్స్య సొసైటీ అధ్యక్షుడు అన్నెబోయిన భిక్షపతి, మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడు నాయిని రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కాట కృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్యకారుల సంఘం మహాసభల వాల్‌పోస్టర్లను బుధవారం జఫర్‌గడ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి రక్షణ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాబోయే బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తం గా చేపల మార్కెట్‌ల నిర్మాణంతో పాటు ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలన్నారు. ప్రతి జిల్లాలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జలవనరుల భూముల్లో సేద్యం చేసుకునే హక్కులు స్థానిక మత్స్య సొసైటీలకే చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలన్నారు. ఈ నెల 25న కరీంనగర్‌లో భారీ ఎత్తున నిర్వహించే మత్స్యకారుల సంఘం రాష్ట్ర స్థాయి 4వ మహాసభలకు మత్స్యకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సీహెచ్.సోమనర్సయ్య, బాషబోయిన సుధాకర్, ప్రతినిధులు నీలం రమేశ్, బాషబోయిన నరేశ్, కాట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జైలుశిక్ష

గోవిందరావుపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హత్య కేసులో కోర్టు ట్రయల్స్‌కు హాజరు కాకుండా తప్పించుకుతిరుగుతున్న నిందితుడికి ములుగు జిల్లా సెషన్ కోర్టు జడ్జి జైలు శిక్ష విధించారు. ఈ మేరకు పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదేళ్లక్రితం జరిగిన హత్య కేసులో దయానంద్ అలియాస్ దయ నిందితుడు. కోర్టులో కేసు నడుస్తుండగా దయానంద్ ఏడు నెలలుగా ట్రయల్స్‌కు హాజరు కాకుండా తప్పించుకుతిరుగుతున్నాడని అన్నారు. అతనికి ఎన్‌బీడబ్ల్యూ వారెంట్ జారీ చేయగా తమ సిబ్బంది బెంగళూరులో ఉన్న దయానంద్‌ను పట్టుకుని బుధవారం కోర్టులో హాజరుపరచగా సెషన్‌కోర్టు జడ్జి జైలుశిక్ష విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచేం దుకు కృషిచేసిన ఎస్సై కమలాకర్, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బందిని డీఎస్పీ రవీందర్ అభినందించారు.



నిందితుడు దయానంద్‌తో పోలీసులు

వరంగల్ మార్కెట్ ధరలు (రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	6830	6300
మక్కలు	1760	1521
కందులు	5852	3022
పెసళ్లు	3850	3022
పల్లికాయ (సూక)	4500	3500
పల్లికాయ (పచ్చిది)	6221	3890
పసుపు (కాడి)	----	----
పసుపు (గోల)	----	----
తేజ మిర్చి	----	----
తేజ మిర్చి ఏసీ	15150	9500
వండర్‌హాట్	----	----
వండర్‌హాట్ ఏసీ	20000	12000
యూఎస్341ఏసీ	18500	9000
దీపిక	----	----
సింగిల్‌పట్టి ఏసీ	----	----
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం

ఎస్సీ గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ

- సమస్యల పరిష్కారంపై దృష్టి
- జిల్లాకు ఒక సమన్వయ అధికారి నియామకం
- అదనంగా జోనల్ అధికారుల భర్తీ
- ఉద్యోగులకు త్వరలో పదోన్నతులు
- 'ఆంధ్రజ్యోతి' వార్తకు స్పందన



హనుమకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల (టీజీఎస్‌డబ్ల్యూఆర్)పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ పాఠశాలల్లో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించే దిశగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా వీటి పర్యవేక్షణకు 33 జిల్లాలకు సమన్వయాధికారులను నియమించింది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా ఆరుగురు కోఆర్డినేటర్లు నియమితులయ్యారు. అలాగే గురుకులాల నిర్వహణను మరింత మెరుగు పరిచేందుకు, బోధనా ప్రమాణాల మెరుగు, సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శనం చేయడానికి మొదటిసారిగా జోనల్, మల్టీ జోనల్ అధికారులనూ నియమించింది. ఈ మేరకు సొసైటీ సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 5న గురుకులాల్లో పదోన్నతుల్లో జాప్యం పేరుతో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవడం మొదలు పెట్టింది.

త్వరలో పదోన్నతులు

టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ విద్యా సంస్థల్లో అన్ని స్థాయిల్లో పదోన్నతులు లేక ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురవుతున్న అంశంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. పదోన్నతుల్లో జాప్యం వల్ల వారు సర్వీస్, ఆర్థికంగానూ నష్టపోతున్నారు. అనేక సంవత్సరాలుగా పదోన్నతులు లేక గురుకులాల్లో విద్య గాడి తప్పుతోంది. గురుకులాల్లో 1,650 పదోన్నతులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 250 నుంచి 300 మంది ఉద్యోగులకు పదోన్నతులు రావాల్సి ఉంది. క్రింది స్థాయిలో పదోన్నతులను పట్టించుకోవడం లేదన్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం త్వరలోనే ఈ దిశగా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో కో-ఆర్డినేటర్లు

ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లాకు గ్రేడ్-2 ప్రిన్సిపాల్ జి రజనిని, ములుగు జిల్లాకు గ్రేడ్-1 ప్రిన్సిపాల్ ఎ. వెంకటేశ్వర్లు మహబూబాబాద్ జిల్లాకు గ్రేడ్-1 ప్రిన్సిపాల్ బి జాక్విలిన్, హనుమకొండ జిల్లాకు గ్రేడ్-1 ప్రిన్సిపాల్ డి ఉమామహేశ్వరి, వరంగల్ జిల్లాకు గ్రేడ్-1 ప్రిన్సిపాల్ పి. అపర్ణను జనగామ జిల్లాకు గ్రేడ్-1 ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు నియమించింది. ఇంతకు ముందు ఇన్‌చార్జిలుగా ఉన్నవారి స్థానంలోనే సీనియారిటీ ప్రకారం వీరి నియామకాలు జరిగాయి.

జిల్లా సమన్వయకర్తలు

సాంఘిక గురుకులాల్లో చాలా వాటికి పూర్తిస్థాయి ప్రిన్సిపాళ్లు లేరు. సుమారు 140 గురుకులాలు ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్ల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. సీనియారిటీని పరిగణలోకి తీసుకోకుండా అనుభవం లేని వారిని ఇన్‌చార్జిలుగా నియమించడంతో గురుకులాల నిర్వహణ గాడి తప్పుతోంది. అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లలో చాలా మంది పలుకుబడి, పైరవీలతో వచ్చినవారేననే విమర్శలున్నాయి. దీంతో గురుకులాల్లో పాలన ఇష్టారాజ్యంగా నడుస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జోనల్ అధికారులు, జాయింట్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ స్థాయిల్లో పదవీ విరమణలు, కొందరు వీఆర్‌ఎస్ తీసుకోవడం వల్ల దాదాపు పది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ముందుగా జిల్లా సమన్వయకర్తల నియామకాన్ని ప్రభుత్వం చేపట్టింది.

విధులు, బాధ్యతలు

ఈ గురుకుల విద్యా సంస్థల్లో 5 నుంచి ఇంటర్ వరకు జరిగే ప్రవేశాలను ఈ జిల్లా కో-ఆర్డినేటర్లు పర్యవేక్షిస్తారు. పరీక్షల నిర్వహణ, పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉత్తమ ఉపాధ్యాయుల గుర్తింపు, విద్యార్థులకు నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల బోధనా తీరు, అవసరాన్ని బట్టి ఆయా పాఠశాలల్లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం, ఎస్‌ఏ, ఎఫ్‌ఏ పరీక్షల తర్వాత విద్యార్థుల ప్రతిభా పాటవాల విశ్లేషణ తదితర విధులు నిర్వర్తిస్తారు. గురుకుల విద్యా సంస్థల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెడతారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వివిధ పనులు చేపట్టడానికి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తారు.

జోనల్, మల్టీ జోనల్ అధికారులు

ఈ గురుకులాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, జిల్లా సమన్వయకర్తలతో ఎప్పటికప్పుడు చర్చించడం ద్వారా సమస్యల సత్వర పరిష్కారం దిశగా తీసుకునే చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఉన్న ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల స్థానంలోనే జోన్లు, మల్టీ జోన్ల వారిగా జోనల్ అధికారులను నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పది మంది జోనల్ అధికారుల నియామకం జరిగింది. హైదరాబాద్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ కేంద్ర కార్యాలయంలో ఇన్‌చార్జి అధికారిగా (జోన్-7) కె.నిర్మల, మల్టీజోన్ -1కు కె.అరుణ కుమారి, మల్టీ జోన్ -2కు ఎస్ రజిని, జోన్ -1కు చెంచు గిరిజ, జోన్ -2కు ఎస్ యుగంధర్ లక్ష్మీ, జోన్-3కి కె ప్రత్యూశ, జోన్-4కు కె అలివేలు, జోన్-5కు ఎస్ విద్యారాణి, జోన్-6కు వి లక్ష్మాంజలిదేవి, జోన్-7కు కె.విద్యుల్లత నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 268 సంక్షేమ గురుకుల విద్యాలయాలను వీరు పర్యవేక్షిస్తారు.

విధులు, బాధ్యతలు

గురుకుల విద్యా సంస్థల బోధన, బోధనేతర సిబ్బందికి శిక్షణ, వర్క్‌షాపులు, నిర్వహణ, విద్యార్థులకు మెగా ఎంసెట్ వంటి క్యాంపులు, స్టార్ బ్యాచ్ వంటి ఇతర కోచింగ్ శిబిరాలు నిర్వహణ, విద్యా సంస్థల తనిఖీ, ప్రశ్నపత్రాల పంపిణీ, విద్యా బోధన, సిలబస్ పూర్తి తదితర అంశాలపై ఎప్పటికప్పుడు ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులతో టెలీ కాన్ఫరెన్స్‌లు, ఇతరత్రా సమావేశాల నిర్వహణ తదితర బాధ్యతలను నిర్వర్తిస్తారు.



విద్య, నిర్వహణ మెరుగుపడుతుంది..
రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అలగోని నరసింహులు గౌడ్

టీజీఎస్‌డబ్ల్యూఆర్ విద్యా సంస్థల్లో విద్యాప్రమాణాలు, పరిపాలన మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు. ఇందులో భాగంగా సీనియర్ ప్రిన్సిపాళ్లను జిల్లా కో-ఆర్డినేటర్లు, జోనల్ స్థాయిలో రీజనల్ ఇన్‌చార్జిల స్థానంలోనే జోనల్, మల్టీ జోనల్ అధికారులను నియమించడం పట్ల సంతోషం. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 1,650 పదోన్నతులను వెంటనే చేపట్టాలి. దీని వల్ల గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఎక్కువగా చదువుకునే గురుకులాలు విద్య, నిర్వహణ మెరుగుపడి మంచి ఫలితాలు వస్తాయి.



సమావేశంలో మాట్లాడుతున్న చక్రపాణి

రోడ్డు భద్రతపై వరంగల్ డిక్లరేషన్

సదస్సులో 5 తీర్మానాలు ఆమోదం

హనుమకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. ప్రతీరోజు ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరిగి ప్రయాణికులు మృత్యువాతపడుతున్నారు. పలువురు గాయాల పాలవుతున్నారు. ఇటీవలకాలంలో రోడ్డు ప్రమాదాలు మరింతగా పెరిగాయి. హనుమకొండలోని ఆశోకా హోటల్లో రోడ్డు ప్రమాదాలపై జరిగిన జాతీయ సదస్సులో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవలసిన చర్యలపై లోతుగా చర్చించారు. ఈ సదస్సుల్లో మొత్తం 5 తీర్మానాలను ఆమోదించారు. రోడ్డు భద్రతపై వరంగల్ డిక్లరేషన్ పేరుతో బుధవారం ఈ తీర్మానాలను వినియోగదారుల మండలి జాతీయ ప్రదాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి విడుదల చేశారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు అథారిటీ, లీగల్ మెట్రాలజీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్న ఈ సదస్సులో లోతుగా చర్చించి ఈ తీర్మానాలను చేశారు. వీటిని అమలు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

రోడ్డు ప్రమాదాలకు నాలుగు ముఖ్య కారణాలను సదస్సులో గుర్తించారు. లోపభూయిష్టమైన రోడ్లు, లోపాలతో కూడిన వాహనాలు, డ్రైవర్ల నిర్లక్ష్యం, రోడ్ల గజిబిజి, అధ్వాన్న స్థితి వీటిలో ఉన్నాయి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి రోడ్ల డిజైనింగ్‌లో లోపాలు, రోడ్లపై గుంతలు, ఫుట్‌పాత్‌లు లేకపోవడం, డెత్ స్పాట్స్‌ను తొలగించకపోవడం, స్మార్ట్ రోడ్ల పేరిట అధికారులు అవినీతి కారణాలుగా పేర్కొన్నారు. లారీలు, కార్లు, మోటారు సైకిళ్ల తయారీలో లోపాలు, వాహనాలలోని అన్ని రకాల విడిభాగాల తయారీలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం, బ్రేక్ టై రాడ్లలో పగుళ్లు, లూజ్ స్టీరింగ్, నాణ్యతగా లేని టైర్లు కూడా రోడ్డు ప్రమాదాలకు హేతువు అవుతున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు. స్పీడ్ డ్రైవింగ్, అనుమతి లేని చోట పార్కింగ్, సిగ్నలింగ్ గమనించకపోవడం, డ్రైవర్లకు సరైన నిద్ర లేకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తదితర కారణాలు కూడా రోడ్డు ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయని విశ్లేంచారు. రోడ్డుపై ఎద్దుల బండ్లు, సైకిళ్లు, ఆటో రిక్షాలు, కుక్కలు, పాదచారులు, స్కూల్ పిల్లల ప్రయాణం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తీర్మానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి 90 శాతం రోడ్డు ప్రమాదాలు రోడ్డు భవనాల శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. వరంగల్‌లో 10, హనుమకొండలో 14 డెత్ స్పాట్లను గుర్తించినా వాటికి సరిచేయకపోవడం పట్ల సదస్సు విచారం వ్యక్తం చేసింది. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి 563 నిర్వహణలో ఆ శాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని నిరసించింది. రోడ్డు భద్రతపై వరంగల్ డిక్లరేషన్ పేరుతో ఆమోదించిన ఈ తీర్మానాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేయడం ద్వారా వాటి అమలుకు కృషి చేయాలని సదస్సులో నిర్ణయించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృత స్థాయిలో చైతన్య కార్యాక్రమాలను నిర్వహించాలని కూడా సదస్సు నిర్ణయించింది.

మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

- పంపిణీకి అధికారుల ఏర్పాట్లు
- మార్చిలో మెప్మా సంఘాల సభ్యులకు..

హనుమకొండ, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి) తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీకి రంగం సిద్ధమైంది. బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. దీంతో గురు వారం నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. వాస్తవానికి మొదట స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు మాత్రమే పంపిణీ చేయాలని ప్రభు త్వం భావించింది. ఆ మేరకు వివరాలను తీసుకొని చీరల స్టాక్‌ను పంపించింది. ఆ మేరకు జిల్లాకు 2.80లక్షల చీరల వచ్చాయి. వీటిని వరంగల్ ఏనుమాముల గోదాములో భద్రపరిచారు. కాగా, బుధవారం చీరల పంపిణీ కార్యక్రమం ప్రారం భం సందర్భంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయ నున్నట్టు ప్రకటించారు. దీంతో ఎస్‌హెచ్‌జీ సభ్యులతో పాటు తెల్లరేషన్ కార్డు కలిగిన 18 ఏళ్ల వయసు దాటిన మహిళలకు కూడా చీరల పంపిణీ జరగను న్నట్టు స్పష్టమైంది. ఈ లెక్కన ప్రస్తుతం జిల్లాకు చేరిన 2.80 లక్షల చీరలతో పాటు మరో 20 నుంచి 30వేల చీరలు అదనంగా కావలసి ఉంది. అయితే ఈ అదనపు చీరలను మెప్మా సభ్యుల కోసం ఇప్పటికే పంపిన లక్షా 71వేల చీరల నుంచి వాడుకోనున్నారు. మెప్మా సభ్యులకు మాత్రం ఇప్పుడు కాకుండా వచ్చే యే డు మార్చి 1న చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. చీరల పంపిణీ గురువా రం నుంచి పంపిణీ చేయాల్సి ఉన్నది. అది మంత్రులు, ఎమ్మెల్యేల అందుబాటు ను బట్టి ఉంటుంది. సభలను, సమావేశాలను ఏర్పాటుచేసి వారి ద్వారానే చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు డీఆర్‌డీవో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ 9వలోగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉంది.

మార్చిలోపు కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి

- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- కోచ్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- రైల్వే అధికారులతో ప్రత్యేక సమావేశం

కాజీపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది మార్చిలోపు రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని, అందుకు రైల్వే అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. కాజీపేట అయోధ్యపురం సమీపంలోని రైల్వే కోచ్‌ఫ్యాక్టరీని బుధవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సందర్శించారు. రైల్వే ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మీడియాతో మాట్లాడారు. కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణం, పెండింగ్ పనులు, విదేశాల నుంచి తీసుకువచ్చే మిషనరీల గురించి రైల్వే అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మార్చిలోపు అన్ని పనులు పూర్తయి ఫ్యాక్టరీ నుంచి వ్యాగన్‌ల ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల కుటుంబీకులకు రైల్వేలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో నిర్మించిన కోచ్‌ఫ్యాక్టరీలో స్థానికులకు ప్రత్యేక కోటాలో ఉద్యోగాల భర్తీ ఎలా చేశారో.. అదేవిధంగా అయోధ్యపురం రైతులకు, స్థానికులకు ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నామని చెప్పారు. ఔట్ సోర్సింగ్, శాశ్వత ఉద్యోగాల భర్తీ చేసేందుకు కేంద్ర రైల్వే మంత్రిని, ప్రధాని మోదీని కలుస్తామన్నారు.. కాజీపేటకు రైల్వే డివిజన్ హోదా కోసం పార్లమెంట్‌లో లేవనెత్తి డివిజన్ సాధించి తీరుతామన్నారు.


రైల్వే అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

300 ఎకరాల్లో డిపో కోసం స్థల పరిశీలన

దక్షిణ మధ్య రైల్వే జోన్‌పరిధిలో 300 ఎకరాల్లో మెగా మెయింటనెన్స్ డిపో నిర్మాణం చేసేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు చేస్తున్నట్లు ఎంపీ కడియం కావ్య చెప్పారు. ఈ మెగా డిపోలో సరుకు రవాణా చేసే రైళ్లకు పీరియాడికల్, రెగ్యులర్ ఓవరాలింగ్, వ్యాగన్‌ల మరమ్మతుల నిర్వహణ లాంటి ప్రధాన కార్యకలాపాలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం స్టేషన్‌ఘన్‌పూర్ - కాజీపేట రైల్వే స్టేషన్‌ల మధ్య స్థలపరిశీలన చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌కు ట్రాక్ కనెక్టివిటీ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాక్ కనెక్టివిటీ ఉన్న ప్రైవేట్ స్థలాలు రేట్లు విపరీతంగా ఉండటంతో స్థల సమస్య ఎదురవుతుందన్నారు. రూ.908 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై త్వరలో ఒక స్పష్టత రానుందని చెప్పారు. అనంతరం కోచ్‌ఫ్యాక్టరీ మొత్తాన్ని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజుల, రైల్వే అధికారులు పరిశీలించారు. కడియం కావ్య వెంట రై ల్వే సీఎంఈ ఆనంద్, జీజీఎం మురళీకృష్ణ, డీజీఎం శర్మ, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సారం పల్లి శ్రీనివాస్ రెడ్డి, కడిపికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి రమేశ్, 45, 46 డివిజన్‌ల అధ్యక్షుడు వస్కుల నాగరాజు, సట్ల సదానందంతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా అయోధ్యపురం రైతులు రైల్వే కోచ్‌ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఎంపీ కడియం కావ్యకు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు.

ప్రమాద ఘంటికలు

- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- రక్తసిక్తమవుతున్న ప్రధాన రహదారులు
- బాధిత కుటుంబాల్లో తీరని విషాదఛాయలు
- నిబంధనలు పాటించాలంటున్న పోలీసు, ఆర్టీఏ అధికారులు

వరంగల్ క్రైం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా కొద్ది రోజులుగా రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. దీంతో వాహనదారులు, రోడ్డుకు ఇరువైపులా నివసించే కుటుంబాలు అందోళన చెందుతున్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతి వేగంతో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలను బలి చేస్తూ ఆయా కుటుంబాల్లో శోకాన్ని మిగిల్చుతున్నారు. కొన్ని సందర్భాల్లో లారీ డ్రైవర్లు నిద్రలేకనో, మద్యం మత్తులోనే రోడ్డు పక్కనే ఉండే ఇళ్లలోకి దూసుకెళుతూ ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం చేస్తున్నారు. అయితే ప్రమాదాలన్నింటికీ రోడ్డు భద్రతా నిబంధనల పాటించకపోవడమే కారణమని పోలీస్‌శాఖతో పాటు రవాణాశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.


పర్వతగిరి పీఎస్ పరిధిలోని ఏనుగల్లులో బోల్తా పడిన కారు (ఫైల్)

సెల్‌ఫోన్, మద్యం, నిర్లక్ష్యంతో ప్రమాదాలు

డ్రైవింగ్ సమయంలో వాహనదారులు సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించడం, అతి వేగంతోనే ప్రమాదాలకు గురవుతున్నట్లుగా అధికారుల దర్యాప్తులో వెలుగు చూస్తున్నాయి. ట్రాలీ, లారీ డ్రైవర్లతో పాటు ఇతర డ్రైవర్లు జాతీయ రహదారుల పక్కకు ఉన్న వైన్స్ షాపుల్లో మద్యం తాగి గూడ్స్ వాహనాలు నడుపుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రసుత్త వాతావరణంలోని మార్పులతో పొగ మంచు పెరిగిన కారణంగా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు మరింతగా పెరిగే ఆవకాశం ఉంటుందని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు.

మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు
ఉమ్మడి జిల్లా రవాణాశాఖ డీటీసీ జి. సురేశ్‌రెడ్డి



రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయి. మద్యం, నిర్లక్ష్యం, అతి వేగం, ఓవర్‌లోడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనదారులు ప్రమదాలకు గురవుతున్నారు. రోడ్డు నిబంధనల అమలు బాధ్యతను అధికారులకు వదిలేయకుండా రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలి. నిబంధనల ఉల్లంఘలను నివారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నిత్యం రోడ్లపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తాం, అవగాహన కల్పిస్తాం. స్వీయ జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చు.

ఇటీవల జరిగిన ప్రమాదాలు

- ఈ నెల 7న పర్వతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏనుగల్లు వద్ద మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన సాహెల్ (23) కారులో ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించాడు.
- ఈ నెల 13న ఆత్మకూరు మండలంలోని కొత్తగట్టు సింగారం వద్ద పరకాల నుంచి వరంగల్‌కు కారులో వస్తున్న నలుగురు వ్యక్తులు అతి వేగంగా కారును చెట్టుకు ఢీకొట్టగా వెనుక సీటులో ఉన్న రేగొండ మండల రేపాకు చెందిన పార్ష సంపత్, పరకాల మండల నాగారం గ్రామానికి చెందిన కిషన్‌రావు మరణించగా, ముందు సీటులో కూర్చున్న వెంకటేశ్, మురళికి తీవ్రగాయాలైనాయి.
- మహబూబాబాద్ జిల్లా శనిగరం శివారులో కుమ్మకుంట్ల తండా వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయులతో వెళ్తున్న ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టగా డ్రైవర్ మల్లేశ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు చెన్నబోయిన శోభ, బానోత్ కళావతి, మద్దెల సింధూజ, వెల్పుగొండ శైలజా, నారపాక స్వరూప తీవ్రంగా గాయపడటంలో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు.
- ఈనెల 14న దేవరుప్పల మండలంలోని రంబోజీగూడెంకు చెందిన నక్కిరెడ్డి పూజ (13) 8వ తరగతి చదువుతున్న బాలిక సైకిల్‌పై పాఠశాలకు వెళ్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ గుర్రం కుమార్ అతివేగంతో ఢీకొట్టిన ఘటనలో బాలిక మరణించింది.
- ఈ నెల 14న దుగ్గొండి మండలంలోని గిర్నిబావి ప్రధాన దారిపై లారీ ఢీకొని గీసుగొండ మండలం ఆనంతారం గ్రామానికి చెందిన హనుమాయమ్మ అక్కడికి అక్కడే మరణించింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి దర్గా వద్ద ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనగా వెనుకాల కూర్చున్న వర్ధన్నపేట పరిధిలోని నల్లబెల్లికి చెందిన రాపాక వినోద్ (29) మృతి చెందగా ముందున్న వ్యక్తి గాయపడ్డాడు.

నేటితో కార్తీక మాసం ముగింపు

- రేపటి నుంచి మార్గశిర మాసం
- విశేష పండుగలు, ప్రత్యేక పూజలు

వరంగల్ కల్చరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): నెల రోజుల పాటు పూజలు, అభిషేకాలు, అర్చనలు, వ్రతాలు, వన భోజనాలు, దీపోత్సవాలతో కొనసాగిన కార్తీక మాసం గురువారంతో ముగియనుంది. గురువారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు కొనసాగుతాయి. ఆధ్యాత్మిక మాసంగా అమావాస్య రోజు గౌరీ నక్తం నిర్వహిస్తారు. పండుగ, పర్వదినాలతో కొనసాగిన కార్తీక మాసంలో కేదారేశ్వర వ్రతాలు, కార్తీక పౌర్ణమి, తులసీ ధాత్రినారాయణ కల్యాణం, ఏకాదశి పర్వదినం నిర్వహించుకున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని దేవాలయాల్లో ప్రతీ రోజు సాయంత్రం కార్తీక దీపోత్సవాలను నిర్వహించాలని ఆదేశించినప్పటికీ చాలావరకు ఆలయాల్లో నిర్వహించలేదు. కేవలం భద్రకాళి దేవాలయంలో మాత్రమే కార్తీక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

- దేవతల మాసంగా..

కార్తీక మాసం ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసాన్ని దేవతల మాసంగా పిలుస్తారు. ఈ మాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి, గీతాజయంతి, మోక్షద ఏకాదశి, దత్తజయంతి, కాలభైరవ అష్టమి, మాస శివరాత్రి వేడుకలు జరుగుతాయి. ఈ మాసంలో నదీ స్నానాలను ఆచరిస్తారు.

వనదేవతలకు ముందస్తు మొక్కులు

10 వేలకు పైగా తరలివచ్చిన భక్తులు

తాడ్వాయి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మకు ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తుల బుధవారం అధికంగా తరలివచ్చారు. వనదేవతల సంప్రదాయాల్లో భాగంగా ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. అలాగే కల్యాణ కట్ట వద్ద తలనీలాలు సమర్పించి దేవతల గద్దెలకు చేరుకున్నారు. ఎత్తుబంగారం (బెల్లం), కొబ్బరి కాయలు, చీరెసారె, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 10వేల మందికి పైగా భక్తులు తరలి వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.


వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

డీటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక



బి.చొక్కయ్య, ఎండి.అఫ్సర్

జనగామ కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): డీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనగామ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా బి.చొక్కయ్య, ఉపాధ్యక్షులుగా బి.కృష్ణ, హేమలత, ప్రధాన కార్యదర్శిగా ఎండి.అఫ్సర్, కార్యదర్శులుగా బి.నాగేందర్, డి.రాములు, డి.స్టీఫెన్, జిల్లా కౌన్సిలర్లుగా టి.శ్రీనివాసులు, ఎన్.మంజుల, వి.దివాకర్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వి.రాజేందర్, సభ్యులుగా దస్తగిరి, డి.కిషన్ ఎన్నికయ్యారు. డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత


చీటూరులో విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఆంజనేయులు

లింగాలఘణపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చీటూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థి చిలుపురం ఆంజనేయులు-కవిత దంపతులు రూ.20వేల విలువైన బ్యాగులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశానని, తన తండ్రి మల్లయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఐత నర్సింహులు, పీఎస్ హెచ్‌ఎం మంజుల, స్కూల్ కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళరాంనర్సయ్య, ఉపాధ్యాయులు తుల సీరత్నం, కృష్ణమూర్తి, మల్లయ్య, గ్రామస్థులు ఉప్పల మధు, గణేశ్, నకీర్త మేఘమాల, మల్లయ్య, హేమలత, నేముల యాదగిరి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : బీజేపీ

చిలుపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శ్రీపతిపల్లిలో ఓ రైతుకు చెందిన పాడి పశువును అతి కిరాతకంగా చంపి ఒక కొమ్ముతో పాటు, కంటిని ఎత్తుకెళ్ళిన దుండగులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పోలీసులను కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత రైతు శివరాత్రి వెంకటేశ్‌ను పరామర్శించిన ఆయన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు పైశాచిక ఆనందం కోసమా, లేక క్షుద్రపూజల వ్యవహారమా.. అన్నది పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలబోయిన జోగులు, శ్యామ్, సాయి, నర్సయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ


పాలకుర్తిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్రూరు, లక్ష్మీనారాయణపురం, నారబోయినగూడెం, పాలకుర్తి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించారు. బాధితులు అధైర్యపడకుండా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, యాకాంతరావు, చిలువేరు కృష్ణమూర్తి, అనుముల మల్లారెడ్డి, లావుడ్యా భాస్కర్, గోనె కార్తీక్, చిలువేరు బాలరాజు, బొమ్మగాని భాస్కర్ ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..


కోమల్ల హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

రఘునాథపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అందరి మన్ననలను పొందారు. జిల్లా విద్యాశాఖాధికారిగా దుర్గాభవాని, ప్రధానోపాధ్యాయుడిగా వర్ష, ఉపాధ్యాయులుగా ధరణి, చందన, జయలక్ష్మి, రక్షిత, ధనుశ్రీ, రోహిత, రూధిర, దీపిక, సందీప్, కార్తీక్, వశీకరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యప్రకాష్, సురేష్, వేణుమాధవ్, స్వప్న, సుస్మిత, సుధారాణి, తబసుమ్, ఆలం, రమ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు హారిక ఎంపిక



పాలకుర్తి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు మండలంలోని తొర్రూరు జడ్పీఎస్ఎస్ విద్యార్థిని వసులాది హారిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈనెల 18న వరంగల్ జిల్లా కేంద్రంలోని ఓసిటీ మైదానంలో జరిగిన ఎంపిక క్రీడల్లో హారిక ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి


పాలకుర్తిలో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని బుధవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, కుమారస్వామి, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, యాకాంతరావు, చిలువేరు కృష్ణమూర్తి, మల్లారెడ్డి, ఎండి మదార్, పోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● బచ్చన్నపేట(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ బండకింది హరిబాబుగౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా జరిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నేతలు ఎండీ మసూద్, ఆముదాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, గుర్రపు బాల్‌రాజు, గిద్దెల రమేష్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి దత్రపు నరేష్, నీల రమేష్, జంగిటి సిద్దులు తదితరులు పాల్గొన్నారు. కట్కూరులో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. పుట్ట నర్సింహులు, నిడిగొండ శ్రీనివాస్, సిలివేరు భిక్షపతి,ఓజలు, బుచ్చయాచారిపాల్గొన్నారు.

● చిలుపూర్(ఆంధ్రజ్యోతి):మండలంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నపెండ్యాల, చిలుపూర్ తదితర గ్రామాల్లో చేపట్టిన వేడుకలకు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో చిలుపూర్ గుట్ట మాజీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, తాళ్ళపల్లి రాజ్‌కుమార్, బుచ్చయ్య, యాదగిరి, యాకరాజు తదితరులు పాల్గొన్నారు.

● నర్మెట(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి, డీసీసీ కార్యదర్శి భూక్య జయరాం, పరీదుల యాదయ్య, గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు చెవుల పరుశరాములు, వలబోజు శ్రీనివాస్, బండి అశోక్, కన్నెబోయిన రామకృష్ణ, మహిళా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, గోపగోని శ్రీధర్, పండ్ల బాలనర్సు, తీగుళ్ల భూపతి, మహేష్, కొన్నె తిరుపతి, కొన్నె అంజయ్య, రమేష్, గొట్టె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● రఘునాథపల్లి(అంధ్రజ్యోతి): మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రఘునాథపల్లిలో ఇందిరాగాంధీ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, మహ్మద్ ఇబ్రహీం పాషా, కడారి రవి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ బాషమియా, తోటకూరి రమేష్, పర్మ సిద్దేశ్, నాయకులు యాద రాములు, వెంకటరెడ్డి, కావటి భాస్కర్, పేర్ని రవి, కడారి నగేష్, జేరిపోతుల మహేందర్, పర్వత యాదగిరి, ముగ్గు జాలయ్య, బిర్రు అంజయ్య, కల్పగూరి శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


రఘునాథపల్లిలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మారజోడు రాంబాబు, నాయకులు

● దేవరుప్పుల(ఆంధ్రజ్యోతి): దేవరుప్పులలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత, గ్రామీణ పురోగతి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు అమూల్యమైనవని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మండల పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సజ్జన్, ఉమేష్, రామచంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిగా ఏమీ చేయలేకపోయా..

(5వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు కేజీబీవీల్లో వసతుల కల్పన కోసం రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఘన్‌పూర్ కేజీబీవీలో రూ.45లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరుగుదొడ్లు, సంప్,సీసీరోడ్ల నిర్మాణం కోసం రూ.కోటి నిధులు మంజూరి చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ గత పదేళ్ల పాటు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి మంచి నాయకుడు ఎమ్మెల్యే లేనందునే కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ బలోపేతం కోసం పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో గురుకులాలు, కేజీబీవీలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వలన అనేక మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఎంపీ నిధులతో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ జూలకుంట్ల లావణ్య-శిరీష్‌రెడ్డి, జీసీడీవో గౌసియా బేగం, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో నర్సింగరావు, ఎస్‌వో రజిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పురమాని రజాక్ యాదవ్, అంబటి కిషన్‌రాజు, పోశాల క్రిష్ణ, నాగరబోయిన శ్రీరాములు, గన్ను నర్సింహులు, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, కొలిపాక సతీష్, తెల్లాకుల రామకృష్ణ, పురమాని ఐలోని, కుందూరు అశోక్‌రెడ్డి జీడి రమేష్, మోటం ప్రభాకర్, గుర్రం పాతి కుమార్, జింక దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పొలంబాటతో విద్యుత్ సమస్యలు పరిష్కారం


కోమటిగూడెంలో విద్యుత్ పోల్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పొలంబాట కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందని ఎన్పీడీసీఎల్ ఏఈ శివకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని కోమటిగూడెం గ్రామంలో ఏఈ ఆధ్వర్యంలో సిబ్బంది పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహించి, లూజ్ లైన్లు ఉన్నచోట అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కాలురాం, లైన్‌మన్ సాయిబాబు, ఏఎల్‌ఎం సురేందర్, ప్రణయ్, రైతులు ఈశ్వర్, మల్లయ్య, రాములు, ప్రకాశ్, యాకయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

చిలుపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పారిశుధ్య పనుల నిర్వహణతో పాటు ఆస్తి పన్ను వసూలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పశువుల కొట్టాలు, కల్లాల నిర్మాణం తదితర పనుల క్షేత్ర స్థితిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీపాద మధుసూదన్, ఈసీ సింగపురం కిరణ్‌కుమార్, కార్యదర్శులు ఎమ్డీ.అజీజ్‌పాషా, శశిధర్‌రెడ్డి, బాబు, హరిప్రసాద్, ఎన్నకూస రాజు, బాపూనాయక్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

టైరు పేలి వాహనం బోల్తా

జనగామరూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): టైరు పేలి వాహనం బోల్తా పడిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న టాటాఏస్ వాహనం మండలంలోని పెంబర్తి కాకతీయ తోరణం సమీపంలో టైరు పేలి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వాహనం రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో జనగామ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి

(5వ పేజీ తరువాయి)

బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ సర్పంచులు యాకాంతరావు, చిలువేరు కృష్ణమూర్తి, లావుడ్యా భాస్కర్, జల్లం కుమారస్వామి, గాదెపాక భాస్కర్, మణెమ్మ పాల్గొన్నారు.

ప్రాధాన్యత పనులను త్వరగా చేపట్టాలి

ప్రాధాన్యత గల పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తొర్రూరులో చేపట్టే పనులపై మునిసిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌తో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా మంజూరైన రూ.15 కోట్ల నిధులతో తొర్రూరు మునిసిపాలిటీ పరిధిలో అతర్గత రోడ్లు, సైడ్ డ్రెయినేజీలు, తాగునీటి సరఫరా లాంటి మౌలిక సౌకర్యాలను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తొర్రూరు పట్టణ అభివృద్ధికి మంజూరి చేసిన నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు.

అదేవిధంగా దేవరుప్పుల మండలంలోని విద్యుత్ అధికారులతో వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అందుకు అధికారులు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాచేయాలని ఆదేశించారు. సమస్యలు పరిష్కరించాలన్నారు.

తల్లిదండ్రులను చూసుకోని వారిపై చర్యలు

● కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వయోవృద్ధుల కోసం పటిష్టమైన సంక్షేమ చట్టం ఉందని, తల్లిదండ్రులను సరిగా చూసుకోని వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. వయోవృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథ వృద్ధుల కోసం 75 శాతం ప్రభుత్వ ఖర్చుతో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆధ్వర్యంలో రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ సేవా సొసైటీ నిర్వహిస్తుందన్నారు. అతి త్వరలో జనగామలో వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్‌ను రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులను ప్రదానం చేసి, వృద్ధ ఆశ్రయాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను, జిల్లా కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.కోదండరాములు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కన్నా పరశురాములు, హేమలత, క్యాథరిన్ తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ మండల కమిటీ ఎన్నిక



మాచర్ల రఘురాములు, పులి శ్రీనివాస్

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కల్లు గీత కార్మిక సంఘం(కేజీకేఎస్) మండల నూతన కమిటీని స్టేషన్‌ఘన్‌పూర్‌లోని గీత కార్మిక భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మాచర్ల రఘురాములు(తానేదార్‌పల్లి), ప్రధాన కార్యదర్శిగా పులి శ్రీనివాస్(ఘన్‌పూర్), గౌరవ అధ్యక్షుడిగా గట్టు రమేష్(ఘన్‌పూర్), ఉపాధ్యక్షులుగా కత్తి శ్రీనివాస్, మాచర్ల బుచ్చయ్య, కార్యదర్శిగా పొన్నం రంజిత్, కోశాధికారిగా వీరగోని నారాయణ, కార్యవర్గ సభ్యులుగా పొన్నం లక్ష్మణమూర్తి, వడ్లకొండ అంజయ్య, బత్తిని అబ్బసాయిలు, పల్లె లక్ష్మీనారాయణ, చట్ల యాకయ్య, బత్తిని రాజు, కోతి అజయ్, పులి స్వామి, ఆతకుల ఎల్లయ్య, ఇల్లెందుల శ్రీనివాస్, బత్తిని నరేష్, వడ్లకొండ రమేష్ ఎన్నికయ్యారు.

గీతన్న రణభేరి సభను జయప్రదం చేయాలి

జనగామ రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): సూర్యాపేటలో నవంబరు 28న నిర్వహించే గీతన్న రణభేరిని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా అధ్యక్షుడు గోపి, కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం కేజీకేఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జనగామ జిల్లాకు సర్ధార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. నవంబరు 28, 29, 30 తేదీల్లో సూర్యాపేటలో కేజీకేఎస్ రాష్ట్ర నాలుగవ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కుర్ర ఉప్పలయ్య, కంకటి రాజయ్య, జొన్నగాని శ్రీనివాస్, భాస్కర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో ఘనంగా అన్నపూజ

జనగామ కల్చరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరి బుధవారంను పురస్కరించుకొని జిల్లాలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి శివరాజ్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం, నందీశ్వర అభిషేకం, దీపోత్సవం, లక్ష వత్తుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రామిని రాజేశ్వర్, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, కోకల మల్లేశం, అయితా శ్రీనివాసులు, టి.బాలాచారి, మారం శ్రీనివాస్, నాల్కల మధు, పెద్ది శ్రీనివాస్, దారం సోమయ్య, వంగపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో బుధవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ప్రజలు చూపించిన విశ్వాసం తెలంగాణలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు.

ఆకతాయిల ఆట కట్టించండి : ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలిగొండ గ్రామ పరిధిలోని జఫర్‌గడ్ రోడ్డులో ఉన్న కేజీబీవీ, మోడల్ స్కూల్, మైనారిటీ గురుకులం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల వైపు ఏ ఒక్క ఆకతాయి వచ్చి బాలికలను ఇబ్బంది పెట్టినా పట్టుకొని కేసులు పెట్టి బొక్కలో వేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పోలీసులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయంలో సీసీ పనులను ప్రారంభించి పోలీసులకు సూచనలు చేశారు. ఘన్‌పూర్-జఫర్‌గడ్ రోడ్డులో మోడల్ స్కూల్‌కు వచ్చే దారిలో మూలమలుపు వద్ద రాత్రి వేళల్లో ఆకతాయిలు బైక్‌లు నిలిపి గంజాయి తాగుతున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, మరోసారి అలాంటి విషయం వినపడవద్దని పోలీసులను హెచ్చరించారు. ఈ ఏరియాను పోలీసులు రక్షణ జోన్‌గా ప్రకటించుకుని పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

'ఉత్సవ' కమిటీలు

(5వ పేజీ తరువాయి)

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ పరిస్థితి ఇలాగే ఉంది. కలెక్టర్ అధ్యక్షతన ఉండే ఈ కమిటీ మూణ్నెళ్ల కోసారి సమావేశం కావాలి. ఆరు నెలలవుతున్నా ఇప్పటి వరకు ఒక్కసారి కూడా కాలేదు.

పాఠశాల పర్యవేక్షణ కమిటీలు

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, వాటి పనితీరులో యాజమాన్య కమిటీలది కీలక భూమిక. పాఠశాలల బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల ఇష్టారాజ్యాన్ని అడ్డుకోవడానికి ఈ కమిటీలు ఎంతో దోహదపడతాయి. ప్రజల భాగస్వామ్యంతో ఇవి పనిచేయాల్సి ఉంటుంది. కానీ పేరుకే పరిమితమయ్యాయి. సమావేశాల నిర్వహణను గాలికి వదిలేశాయనే ఆరోపణలున్నాయి. నిధులలొచ్చినప్పుడు సంతకాల కోసం పాఠశాల యాజమాన్య కమిటీలు సభ్యులకు సమాచారం ఇస్తున్నాయి. పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల యాజమాన్య కమిటీలు, మధ్యాహ్న భోజన కమిటీలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు ప్రతీ మూడో శనివారం సమావేశం కావల్సి ఉంది. ఈ కమిటీలు ఉమ్మడి జిల్లాలో మొదట్లో చురుగ్గా పని చేసిన ఆ తర్వాత అటకెక్కాయి. ప్రస్తుతం 90శాతం పాఠశాలల్లో నామమాత్రంగా కమిటీలు పని చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి.

అంగన్‌వాడీ కమిటీలు

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పోషకాహారం అర్హులకు అందేలా చూడటటం, లోపాలను గుర్తించి అవగాహన కల్పించేందుకు ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ చైర్మన్‌గా కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో వార్డు సభ్యులతో పాటు మహిళలు, యువత, కిశోర బాలికలు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు అలంకార ప్రాయంగా మారాయనే విమర్శలున్నాయి. ఎక్కడా ప్రత్యేకంగా సమావేశాలు జరగడం లేదు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే సరుకులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుడ్డు సైజు చిన్నగా ఉండడం, బాలామృతం సరిగా పంపిణీ చేయకపోవడం, ఇష్టానుసారంగా కేంద్రాలను మూసివేయడంవంటి ఉదంతాలు ఉమ్మడి జిల్లాలో జరిగాయి. కమిటీలో సభ్యులుగా ఉన్నామనే విషయం కొందరికి తెలియదంటే అతిశయోక్తి కాదు.

ఆహార సలహా సంఘాలు

ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా పేదలకు నిత్యావసర సరుకులు అందేలా చూసేందుకు ఆహార సలహా సంఘాలఏర్పాటును అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటి వరకు ఈ కమిటీల ఏర్పాటే జరగలేదు. ఈవిషయమై వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పదే పదే ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. జిల్లా స్థాయిలో జిల్లా పౌరసరఫరాల అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్ చైర్మన్‌గా, అఖిల పక్ష పార్టీల నాయకులు, వినియోగదారుల మండలి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటయ్యే ఈ కమిటీలు అక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలి. ఈ సంఘం మూణ్నెళ్లకోసారి సమావేశమై ప్రజాపంపిణీ వ్యవస్థ తీరు తెన్నులపై చర్చించాలి. ప్రస్తుతం ఈ సంఘాలు ఎక్కడ సమావేశం కావడం లేదు. దీంతో పూర్తిస్థాయిలో సరుకుల పంపిణీ జరగడంలేదు. రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


చిన్నపెండ్యాలలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్, ఎంపీటీసీ

చిలుపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నపెండ్యాలలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను బుధవారం మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు తాళ్ళపల్లి సమ్మయ్య, తాళ్ళపల్లి సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేశ్, బొమ్మిశెట్టి బాలరాజు, గ్రామాధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, చిలుపూర్‌గుట్ట మాజీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, తాళ్ళపల్లి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.